ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 06-09-2025 సమయం 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం కమిషన్ల కోసం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, పేదల సంక్షేమాన్ని విస్మరించిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు.

2. బీఆర్ఎస్ మాజీ నేత కల్వకుంట్ల కవిత తనపై చేసిన ఆరోపణల విషయాన్ని ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నట్లు బీఆర్ఎస్ శాసనసభ్యుడు హరీష్ రావు అన్నారు.

3. గణేశ్ చతుర్థి ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ లో ఈరోజు నిమజ్జన శోభాయాత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి

4. సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయం సహా అనుబంధ ఆలయాలను రేపు మూసివేయనున్నారు.

**పొంగులేటి శ్రీనివాస్**

తమ ప్రభుత్వం అభివృద్ధి , సంక్షేమం సమపాళ్లల్లో అందిస్తోందని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఈ ఉదయం వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో కలిసి నూతనంగా నిర్మించుకున్న రెండు ఇందిరమ్మ ఇండ్ల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం కమిషన్ల కోసం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణానికి మొగ్గు చూపి , పేదల సంక్షేమానికి ప్రతీక అయిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడానికి మక్కువ చూపలేదని విమర్శించారు.

**(BYTE)**

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని ఇంటి యజమానులకు వస్త్రాలను అందించారు.

పీటీసీ, వనపర్తి

**హరీష్ రావు:**

తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇటీవల పార్టీ నుంచి సస్పెండయి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ స్థానానికి రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత తనపై చేసిన ఆరోపణల విషయాన్ని ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పారు. విదేశాలనుంచి తిరిగి వచ్చిన హరీష్ రావు విలేకరులతో మాట్లాడుతూ... తన

జీవితం ప్రజల ముందు తెరిచిన పుస్తకమని చెప్పారు. హరీష్ రావు సహా తమ కుటుంబ సభ్యులపై కవిత ఆరోపణలు చేసిన విషయం తెల్సిందే.

----MSL

**స్థానిక సంస్థల ఎన్నికలు-ఆసిఫాబాద్**

ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ లిస్టులను ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఓటర్ జాబితా విడుదల చేశామని , ఇప్పుడు పోలింగ్ స్టేషన్ల జాబితా కూడా అందుబాటులో ఉంచామన్నారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన సూచించారు.

పీటీసీ, ఆసీఫాబాద్

**నల్లగొండ-కాన్పులు**

నల్లగొండ జిల్లాలో శిశు మరణాలతో పాటు, సిజేరియన్ల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో శిశు మరణాలపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ... ఆస్పత్రి , ఆరోగ్య కేంద్రాలలోనే కాన్పులు జరిగేలా చూడాలని తక్కువ బరువుతో పిల్లలు పుట్టకుండా తల్లులకు అవగాహన కల్పించాలని చెప్పారు.

పీటీసీ, నల్లగొండ

**GANESH NIJJANAM-SHOBHA YATRA (Revised)**

గణేశ్ చతుర్థి ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ లో ఈరోజు నిమజ్జన శోభాయాత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. హైదరాబాద్- సికింద్రబాద్ జంట నగరాలలో పలు ప్రాంతాల నుంచి హుస్సేన్ సాగర్ లో ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జనానికి భారీగా గణేశ్ విగ్రహాలు తరలి వస్తున్నాయి. ట్యాంక్ బండ్ పరిసరాలలో ఈ ఉదయం నుంచే భక్తుల కోలాహలం నెలకొన్నది. ఖైరతాబాద్ మహాగణపతి-69 అడుగుల విశ్వశాంతి మహాశక్తి గణపతి శోభాయాత్ర ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండువగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్ లోని నిమజ్జనం పాయింట్ వద్ద భారీ బాహుబలి క్రేన్ పైకి చేర్చిన మహాగణపతికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేసి తుది వీడ్కోలు పలికారు. GHMC ఉన్నతాధికారులు ఈ నిమజ్జనం ప్రక్రియను పర్యవేక్షించారు.గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 303 కిలోమీటర్ల మేర శోభాయాత్రలు జరుగుతున్నాయి. నగరంలోని దాదాపు 20 చెరువులతో పాటు వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 70కి పైగా కృత్రిమ చెరువుల్లో నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. నిమజ్జన ప్రక్రియ మొత్తం రేపు ఉదయానికి పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు. కాగా , బాలాపూర్ వద్ద మొదలైన గణేశ్ శోభయాత్ర పాత బస్తీలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగుతోంది. ఎల్బీనగర్ , దిల్ సుఖ్ నగర్ , మెహదిపట్నం నుంచి వచ్చే యాత్రలు ప్రధానయాత్రలో కలుస్తాయి. ఈసారి బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంలో 35 లక్షల రూపాయలు పలికింది.

## MSL& Desk

**NIMAJJANAM QUICK UPDATES**

గణేషుడికి ఘనంగా వీడుకోలు పలుకుదామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు.

**TRAFFIC:**

గణేశ విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతున్నాయి. 30 వేల మందికి పైగా పోలీసులతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. వెయ్యి సి.సి.టివి కెమెరాలు, డ్రోన్లతో పోలీస్ కమాండ్, కంట్రోల్ సెంటర్ ద్వారా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. నిమజ్జనానికి గణేశ విగ్రహాలను తీసుకువచ్చే నిర్వాహకులు, పోలీసుల సూచనలను పాటించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ విజ్ఞప్తి చేశారు.

**WATER BOARD:**

గణేశ్ నిమజ్జనానికి వచ్చే భక్తుల సదుపాయం కోసం నగర వ్యాప్తంగా వందకు పైగా ప్రత్యేక తాగునీటి శిబిరాలు ఏర్పాటు చేసినట్టు వాటర్ బోర్డు ఎండి అశోక్ రెడ్డి తెలిపారు.

**METRO:**

హైదరాబాద్ లో గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు సర్వీసులను ఈ అర్ధరాత్రి ఒంటి గంట వరకు కొనసాగిస్తామని మెట్రో రైల్ సంస్థ తెలియజేసింది. అలాగే ఎంఎంటీఎస్ లోకల్ రైలు సర్వీసులు కూడా ఈ అర్ధరాత్రి వరకు నడుస్తాయి.

**RTC:**

నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకుని నగరంలో 600 ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది.

Desk& PN

**బ్రేక్**

**యాదగిరి గుట్ట- గ్రహణం**

రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయం సహా ఉప , అనుబంధ ఆలయాలను రేపు మూసివేయనున్నట్లు ఆలయ ఈఓ వెంకట్రావు తెలిపారు. గ్రహణం ముందు నిత్య కైంకర్యాలు , నివేదన పూర్తి చేసి ఆలయ ద్వారాలు మూసివేయనున్నారు. తిరిగి ఎల్లుండి తెల్లవారుజామున 3.30 గంటలకు సంప్రోక్షణ జరిపి సుప్రభాతం , బిందె తీర్థం , బాలభోగం, నిజాభిషేకం, సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
పీటీసీ, యాదాద్రి

**THIRUMALA**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు శిలా తోరణం వరకు క్యూలో వేచి ఉన్నారు. టోకెన్ల లేని భక్తులకు సర్వ దర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. నిన్న 69 వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారని, హుండీ ద్వారా 3 కోట్ల 49 లక్షల రూపాయిల ఆదాయం వచ్చిందని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

PN

**WEATHER UPDATE**

రాష్ట్రంలో ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ , నిజమాబాద్, వరంగల్, మెదక్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ ఈ సాయంత్రం చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని , మిగిలిన జిల్లాల్లో వాతావరణం పొడిగా ఉంటుందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

PN

**రాజన్న సిరిసిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో అన్నపూర్ణ జలాశయంలోకి నాలుగు పంపుల ద్వారా నీటి ఎత్తిపోత లు కొనసాగుతోంది. 3.5 టీఎంసీల సామర్థ్యం ఈ జలాశయంలో ఉదయం వరకు 2.93 టీఎంసీలకు నీరు చేరుకుందని తెలిపారు. మధ్యమానేరు ద్వారా 12 వేల 800 క్యూసెక్కుల నీరు

వస్తుండగా... ఎగువన ఉన్న రంగనాయక సాగర్ కు 9,900 క్యూ సెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

పీటీసీ, సిరిసిల్లా

**BYTE-PM KISAN**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తన పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని , రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు కొట్టె లక్ష్మీరాజం చెప్పారు. మా ఆకాశావాణి ప్రతినిధి ఆకాశవాణి ప్రతినిధి రాచర్ల లక్ష్మి నారాయణతో ఆయన మాట్లాడుతూ... ఇప్పటి వరకు తనకు 20 విడతలుగా 40 వేల రూపాయలు వచ్చాయని చెప్పారు.

**(LAKSHMI RAJAM BYTE)**

PTC, Siricilla

**గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు**

గిరిజన ప్రాంతాల్లో మలేరియా , డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా వైద్యాధికారి సీతారాం అధికారులకు సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను తనఖీ చేశారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించాలని చెప్పారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**ఇందిరమ్మ ఇండ్లు**

ఇండ్ల లబ్ధిదారులు తమ ఇంటికి సంబంధించిన బిల్లులు , ఇతర వివరాలను తెలుసుకునేందుకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను డౌన్లోడ్ చేసుకొని స్టేటస్ ను పరిశీలించుకోవచ్చని నల్లగొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎల్లుండి నుండి యాక్టివేట్ అయ్యే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.

పీటీసీ, నల్లగొండ

**నిమజ్జనం-జిల్లాలు.**

కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. **PTC, KRM**

నిర్మల్ జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆ జిల్లా సూపరిడెంట్ పోలీస్ జానకి షర్మిల తెలిపారు. **PTC, NIRMAL**

గణేష్ శోభాయాత్ర సందర్భంగా మంచిర్యాల జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించామని ఆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చెప్పారు. **PTC, MNCL**

ఎండ్